క్లుప్తంగా

నేడు నక్కలదిన్నెలో జగనన్న ఆరోగ్య సురక్ష

చాపాడు : మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి కావ్య మాధురి తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించే వైద్య శిబిరంలో అన్ని రకాలైన వైద్య పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



విద్యార్థికి పరీక్ష సామాగ్రిని అందిస్తున్న ప్రధానోపాధ్యాయు కొండారెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్: విద్యార్థులు విలువలను అలవర్చుకుని సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా ఎదగాలని కడప సింగరప్ప అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.కొండారెడ్డి ఆకాంక్షించారు. గురువారం మండలంలోని దొరసానిపల్లెలోని జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. రిటైర్డు ఉపాధ్యాయుడు చిత్రాల శ్రీనివాసులు 123 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు.

సీబీఐటీలో ఆన్‌లైన్ తరగతులు

చాపాడు : చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ)కాలేజీలో గురువారం ఇంటలెక్చువల్ ప్రాపర్టీపై విద్యార్థులు, అధ్యాపకులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్‌పర్సన్‌గా చెన్నైకి చెందిన జ్యోతి మురంగస్ హాజరై.. విద్యార్థులు, అధ్యాపకులకు ఐడియాస్‌ను పేటెంట్‌రైట్‌లో ఎలా రూపొందించాలో వివరించారు. ఇన్నోవేషన్ ఐడియాస్‌ను వినియోగించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీబీఐటీ ప్రిన్సిపాల్ డా.జి. శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేద్దాం



ప్రచారం చేస్తున్న విజయప్రతాప్‌రెడ్డి

పోరుమామిళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని 2024లో మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఫుడ్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం యరసాల పంచాయతీలో జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, సర్పంచ్ కె. రమణారెడ్డి, యువనేత గిరిప్రణీత్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ సుధ, ఎంపీగా అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు జి. జనార్దనరెడ్డి, కె. రామిరెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత పరమహంస



పూజలు చేస్తున్న భక్తులు

ప్రొద్దుటూరు కల్చరల్: దేశం అందించిన విశిష్టమైన, స్ఫూర్తి దాయకులైన గురువుల్లో రామకృష్ణ పరమహంస ఒకరని శ్రీరామకృష్ణ సేవా సమితి ఉపాధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నారు. మండలంలోని కామనూరులో శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీరామకృష్ణ పరమ హంస 189వ జయంతి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. రామకృష్ణ పరమ హంస విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. శ్రీరామకృష్ణ పరమ హంస బోధనలను వినిపించి భజనలు చేశారు. శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు మార్కేండేయ, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నైట్ షెల్టర్‌లో వాటర్ డిస్పెన్సరీ ఏర్పాటు

ప్రొద్దుటూరు: స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ కాంపౌండ్‌లోని నైట్ షెల్టర్‌కు గురువారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సౌజన్యంతో ప్రభుత్వం వాటర్ డిస్పెన్సరీ (వాటర్ కూలర్) ఏర్పాటు చేసింది. ఇందులో శుద్ధి చేసిన చల్లటి నీరు, వేడి నీరు తాగేందుకు సౌకర్యం ఉందని మెప్మా టీఈ కేజీయా జాస్లిన్ తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హిమబిందు నిరాశ్రయులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నైట్ షెల్టర్ నిర్వాహకుడు దేవదాసు వాటర్ డిస్పెన్సరీ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. హెచ్‌ఈఓ వెంకటేశ్వర్లు, ఫార్మాసిస్టు దినేష్, సీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి
- జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకుందాం ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

మైదుకూరు: రాష్ట్రంలో కులమతాలకు, పార్టీలకతీతంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కొనియాడారు. గురువారం మైదుకూరు మండలంలోని నంద్యాలంపేట-1 సచివాలయ పరిధిలోని పెద్దశెట్టిపల్లె, నంద్యాలపేట, ఎస్సీ కాలనీలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నుంచి వివిధ సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. పింఛన్లు, పక్కా ఇళ్లు మంజూరు కావాలంటే జన్మభూమి కమిటీల సిఫారసు ఉంటేనే వచ్చేవని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు.

మహిళా పక్షపాతి వైఎస్ జగన్

మహిళా పక్షపాతి అయిన సీఎం జగన్ మహిళల పేరుతో ఇంటి స్థలాలను మంజూరు చేశారని, పక్కా ఇళ్లను కూడా కట్టిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని వివరించారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయన ముఖ్యమంత్రి అయితే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందని కుటుంబం రాష్ట్రంలో లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సర్పంచ్ ఓబయ్య, ఎంపీపీ థామస్, వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి, ఎంపీటీసీ గంగమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్‌ఖాన్, వేణుగోపాల్‌రెడ్డి, ఎంఎస్‌ఆర్, రామశివారెడ్డి, దశరథరామిరెడ్డి, సుబ్బిరెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, సచివాలయాల కన్వీనర్ బండి నాగేంద్ర ప్రసాద్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి శేషు, ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, ఇర్షాద్, బండి నాగేంద్రబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు యర్రబల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం

దువ్వూరు: మండలంలోని యర్రబల్లె గ్రామ పంచాయతీలో శుక్రవారం ఉదయం 6 గంటలకు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ హాజరుకానున్నారని తెలిపారు.

సంక్షేమ సారథి జగనన్న

ఎమ్మెల్యే డాక్టర్ సుధ



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

పోరుమామిళ్ల: సీఎం జగనన్న సంక్షేమ సారథి అని ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రశంసించారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న వస్తేనే సాధ్యమని అన్నారు. గురువారం మండలంలోని బూరగమానుపల్లె, సంచర్ల, రామేశ్వరం, ఎస్టీకాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి ప్రజలను కోరారు. పొత్తులతో మోసం చేసే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన నాయకుడు పవన్‌ను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, నాట్యకళల రాష్ట్ర డైరెక్టర్ ఈశ్వరమ్మ, మాజీ జెడ్పీటీసీ శారదమ్మ, వైఎస్ ఎంపీపీ రాజశేఖర్, ఎంపీటీసీ రవి, సర్పంచ్ దస్తగిరి, మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు, పంచాయతీ నాయకులు గంగయ్య, గంగరాజు, బాల కొండారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి భూమిపూజ

రంగసముద్రం పంచాయతీ పరిధిలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో నూతన దేవస్థాన నిర్మాణానికి గురువారం నాగార్జునరెడ్డి, ధర్మకర్త శారదమ్మ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 500 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించబడిన చెన్నకేశవ స్వామి ఆలయం దుండగుల దాడులతో శిథిలమయిందన్నారు. గుప్తనిధుల కోసం పలుమార్లు ఆలయాన్ని ధ్వంసం చేశారన్నారు. ఈ నేపథ్యంలో టీటీడీ శ్రీవాణి ట్రస్టు నూతన ఆలయానికి రూ. కోటి 28 లక్షలు మంజూరు చేసిందని, టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు.

'పది' విద్యార్థులపై దృష్టి సారించాలి



వంటగదిని పరిశీలిస్తున్న డాక్టర్ బ్రహ్మయ్య

బద్వేలు అర్బన్ : పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి డాక్టర్ వి.బ్రహ్మయ్య సూచించారు. గురువారం సిద్ధవటం రోడ్డులోని బీసీ బాలుర వసతిగృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెను అమలు, విద్యార్థుల హాజరు వంటి అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో వసతిగృహం సంక్షేమ అధికారి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజ

గోపవరం: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ పేర్కొన్నారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలో అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలతో ఇతర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశంతో వచ్చిన కరపత్రాలను వలంటీర్ల ద్వారా వారికి కేటాయించిన ఇళ్లకు అందజేయాలన్నారు. అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని, ఎప్పుడైనా ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున ఈసీ ఆదేశాలను తప్పకుండా పాటించాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో తహసీల్దారు రోశయ్య, ఈఓపీఆర్‌డీ హసీనా, అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భౌతిక శాస్త్ర దిగ్గజం ఐన్‌స్టీన్



మాట్లాడుతున్న జేవీవీ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు

ప్రొద్దుటూరు కల్చరల్: ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ భౌతిక శాస్త్ర దిగ్గజమని, ఆయన ప్రపంచ శాంతిని కోరిన ప్రగతిశీల శాస్త్రవేత్త అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పోలంకి శ్రీరాములు కొనియాడారు. స్థానిక గౌతమ్ హైస్కూల్, గోపికృష్ణ హైస్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం ఐన్‌స్టీన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐన్‌స్టీన్ చిన్నప్పటి నుంచే శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంచుకున్నారని తెలిపారు. భౌతిక శాస్త్రంలో అసాధారణ ప్రతిభ కనపరిచారని ప్రశంసించారు. 1905లో కాంతి, అణువుల ఉనికి, సాపేక్ష సిద్ధాంతాలపై ఆయన చేసిన కృషి వల్లే సైన్స్ పురోగమనం చెందిందన్నారు. 1921లో ఐన్‌స్టీన్‌కు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చిందని జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న గుర్తుచేశారు. ఆయన మేదస్సు ఐక్యూ 160 కంటే ఎక్కువగా ఉండేదన్నారు. విద్యార్థుల్లో శాస్త్ర జ్ఞానం పెరగాలని, హేతుబద్ధంగా ఆలోచించాలని సూచించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు కిరణ్, ప్రియాంక, గౌతమ్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఫణిమాధవ్, గోపికృష్ణ హైస్కూల్ హెడ్మాస్టర్ గంగయ్య, గంగిరెడ్డి, వెంకటరామిరెడ్డి, ఇంద్రసేనరెడ్డి, సుబ్బరాయుడు, విద్యార్థులు, ఉధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలను నమ్మి మోసపోవద్దు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : చంద్రబాబు మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం మైలవరం మండలంలోని జి.ఉప్పలపాడు, మాధవాపురం, తలమంచిపట్నం గ్రామాల్లో ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హమీలనే కాకుండా ఇవ్వని హమీలను కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారన్నారు. అనంతరం తలమంచిపట్నంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయం, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం, వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న రమాదేవి తదితరులు

చాపాడు: మండల పరిధిలోని అయ్యవారిపల్లె గ్రామంలో సీతారామాలయ నిర్మాణానికి గురువారం ఎంపీటీసీ రమాదేవి భూమిపూజ చేశారు. టీటీడీ ఆర్థిక సహకారంతో గ్రామంలో సీతారామాలయాన్ని నిర్మిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు మాధవరెడ్డి తెలిపారు. వేగవంతంగా ఆలయాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, శివప్రసాద్, థామస్, నాళ్లగారి వెంకటసుబ్బయ్య, వెంకటరాముడు, రాజు, శ్రీను, సుబ్బరాయుడు, జయరాముడు, రఘు, వీరయ్య, పాములేటి, లక్షుమయ్య, అంజి, చంద్ర పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి

పోరుమామిళ్ల: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు చాపాటి సాయినారాయణరెడ్డి తెలిపారు. పోరుమామిళ్లకు చెందిన సాయి నారాయణరెడ్డిని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా బుధవారం నియమించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తానని తెలిపారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ గోవిందరెడ్డికి, యువనేత ఆదిత్యరెడ్డి, జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబుకు కృతజ్ఞతలు చెప్పారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జమ్మలమడుగు రూరల్ : నిరుద్యోగ యువతి, యువకులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా కంప్యూటర్‌పై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సురేంద్రనాథరెడ్డి తెలిపారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాలలో ఇటీవల డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి ఎస్.మహమ్మద్ గౌస్, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరంలో ప్రముఖ బ్యాంకులలో ఉద్యోగాల కోసం శనివారం ఉదయం 10 గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ, పీజీ కలిగి 18-30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు ఇందుకు అర్హులన్నారు. ఎంపికైన వారికి రూ. 12-25 వేల వరకు హోదాను బట్టి వేతనం ఉంటుందన్నారు.

'రాచమల్లు' కు అపూర్వ ఆదరణ



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: ఎన్నికల ప్రచారంలో అపూర్వ ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో గురువారం ఎమ్మెల్యే రాచమల్లు దంపతులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గతంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లాలంటే ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారోనని నాయకులు ఆందోళన చెందే పరిస్థితి ఉండేదన్నారు. ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయడంతో ప్రస్తుతం ఎన్నికల ప్రచారం సంతోషంగా సాగిపోతోందని తెలిపారు. ప్రచారం మార్నింగ్, ఈవినింగ్ వాక్‌లా ఉందని పేర్కొన్నారు. అడుగడుగునా ప్రజలు స్పందించి ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేస్తామని చెబుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ ఝాన్సీరాణి, మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు వెంకటసుబ్బారెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, జిలాన్, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, గుమ్మళ్ల పద్మ, పార్వతి, మార్కెట్ ఖాసీం, 25వ వార్డు ఇన్‌చార్జి నూరి, 5వ వార్డు ఇన్‌చార్జి కామిశెట్టి తేజ, సుబ్బారావు, కేశవరెడ్డి, అరవ చెన్నారెడ్డి, నాగులారపు విజయసారథి, స్నూకర్ భాస్కర్, రామాపురం యాకోబ్, పునరుద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం 21 మందికి రూ.34.14 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హయాంలో సుమారు 1000 మందికిపైగా కోట్ల రూపాయల సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. ఏ ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో డబ్బు మంజూరు చేయించలేదన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు విలువను రూ.25 లక్షలకు పెంచారన్నారు.

అధునాతన సౌకర్యాలతో డీసీసీ బ్యాంక్

అన్ని సౌకర్యాలతో అధునాతన డీసీసీ బ్యాంక్‌ను రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్నట్లు రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రొద్దుటూరు బ్రాంచ్ స్థానంలో నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1973లో డీసీసీబీ ప్రొద్దుటూరు బ్రాంచ్‌ను నిర్మించారన్నారు. ఈ భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవనాన్ని అధునాతనంగా నిర్మించడమేగాక.. కార్పొరేట్ బ్యాంకులో లేని విధంగా రెండు వేల మందికి పర్సనల్ లాకర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి ఆధ్వర్యంలో సహకార బ్యాంకులు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ మల్లేల రాజారాంరెడ్డి, డీసీసీబీ సీఈఓ కె.రాజేంద్ర కుమార్, బ్రహ్మానందరెడ్డి, బ్యాంకు సిబ్బంది, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి నరసింహారెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు సునంద, విజయసారథి, నాగులరాపు రమాదేవి, కౌన్సిలర్లు లక్ష్మీదేవి, ఓబుళరెడ్డి, లింగాపురం సొసైటీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను సీఎం చేయడమే లక్ష్యం



సన్నాసికి మద్దతు తెలుపుతున్న కిరణ్‌కుమార్‌రెడ్డి

రాజుపాళెం: శ్రీకాకుళం జిల్లాకు చెందిన సన్నాసి అనే వ్యక్తి ఊరూరా తిరుగుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల గురించి అవగాహన కల్పిస్తున్నాడు. సన్నాసికి గురువారం పగిడాల గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి మద్దతు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనను కిరణ్ కుమార్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా సన్నాసి మాట్లాడుతూ మళ్లీ సీఎంగా జగనన్నను గెలిపించాలని కోరారు. గోపాయపల్లె సర్పంచ్ జీరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, బలరామిరెడ్డి, సుబ్బరాయుడు, భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయానికి వితరణ

మండలంలోని కూలూరు పంచాయతీలోని దద్దనాల గ్రామంలోని రామాలయానికి గురువారం రాచమల్లు కిరణ్ కుమార్‌రెడ్డి రూ.50 వేలు ఆలయ నిర్వాహకులకు వితరణగా ఇచ్చారు. గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు మారం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయానికి ధూప, దీప నైవేద్యం కోసం తమ వంతుగా రూ.50 వేలు నగదు అందించామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వరదారెడ్డి, ఎరికలరెడ్డి, శివకుమార్, వెంకటరామిరెడ్డి, ఆంజనేయులు, శివారెడ్డి, పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్ ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి



ప్రచారం చేస్తున్న ఆదిత్యరెడ్డి

బద్వేలు అర్బన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులోని చింతపుత్తాయపల్లె గ్రామంలో ప్రజా దీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ మేనిఫెస్టోలో దాదాపు 600కు పైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారని మండిపడ్డారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పొత్తులు పెట్టుకుని వస్తున్నారని వారి ఎత్తులను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి పోలిరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు, ఆయా వార్డుల కౌన్సిలర్లు ఓబుల్‌రెడ్డి, రామ్మోహన్, రమేష్‌బాబు, చెన్నకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, రవిచంద్రారెడ్డి, రోశిరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులనాయుడు, రఘురామిరెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

కొండాపురం : రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నాడని ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ తెలిపారు. గురువారం మండలంలోని కొత్తపల్లె, సంకేపల్లెల్లో ఆయన గడప గడపకు తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.

కార్యక్రమంలో మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

అర్హులందరికీ సంక్షేమ పథకాలు
ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



సచివాలయ భవనాల సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధ

కాశినాయన: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ద్వారా సాకారమవుతుందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కొనియాడారు. గురువారం మండలంలోని కొండ్రాజుపల్లె గ్రామంలో నిర్మించిన సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, మిల్క్ సెంటర్ భవనాల సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో కొండ్రాజుపల్లె, సావిశెట్టిపల్లె, వడ్డమాను, రెడ్డికొట్టాల, కత్తెరగండ్ల సచివాలయాల శిలాఫలకాలను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కడప వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ అధ్యక్షులు, కడప మేయర్ కె.సురేష్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల పనుల కోసం జన్మభూమి కమిటీల వద్ద పడిగాపులు కాస్తేనే పనులు జరిగేవన్నారు. గతంలో పెన్షన్ రావాలంటే ఒకరు మృతి చెందితే.. మరొకరికి కొత్త పెన్షన్ వచ్చేది కాదన్నారు. కానీ నేడు జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్నామని తెలిపారు. జగనన్న డ్వాక్రా అక్కాచెల్లెమ్మలకు పెద్దపీట వేశారని కొనియాడారు. డ్వాక్రా రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతలుగా రుణమాఫీ చేస్తారన్నారు. జగనన్న మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తారనే నమ్మకం ప్రజల్లో ఉందని పేర్కొన్నారు. కాశినాయన, కలసపాడు మండలాల్లో రూ.40 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 12 చెరువులకు నీరు అందించేందుకు నిధులు మంజూరయ్యాయని, పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

ఎంపీ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే సుధను గెలిపించండి

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని విశ్వనాథరెడ్డి గుర్తుచేశారు. ఎంపీ సహకారంతో నియోజకవర్గంలో 80 నూతన ఆలయాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సమావేశానికి హాజరైన దివ్యాంగుడిని చూసి ఎంపీ అవినాష్‌రెడ్డి స్టేజీ దిగి సమస్యను తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సుధాకర్‌రెడ్డి, పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, క్లాస్-1 కాంట్రాక్టర్ మల్లికార్జునరెడ్డి, బద్వేలు మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు శీనయ్య, ఎంపీపీ పోలమ్మ, స్థానిక సర్పంచ్ శారదాదేవి, గంగనపల్లె సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, పోరుమామిళ్ళ జేసీఎస్ కన్వీనర్ రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దుగ్గిరెడ్డి, రఘురామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్యఆచారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.